

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## మామపై అల్లుడు హత్యాయత్నం



సోమల, జనవరి 15, ప్రభాతవార్త

తాగిన మైకంలో మామ పై వేట కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపడిన సంఘటన సోమల పంచాయతీ దిద్దివారిపల్లి దాసరి గూడెంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. దాసరి గూడెంకు చెందిన తరచూ మద్యం మత్తులో భార్యను వేధించేవాడు. ఈ క్రమంలో కనుమ పండగ రోజు అతిగా మద్యం సేవించిన సుబ్రహ్మణ్యం భార్యను పిల్లలను చితక బాదాడు. అక్కడే ఉన్న అతని మామ వెంకటరమణ అతని అడ్డుకోవడం తోపాటు అతనిపై చేయి చేసుకున్నాడు. దీంతో ఆగ్రహించిన సుబ్రహ్మణ్యం వేట కొడవలతో మామ మెడపై నరికాడు. పొట్టపై కూడా నరకడంతో వెంకటరమణ కుప్పకూలిపోయాడు. గ్రామస్తులు బాధితున్ని సోమల ప్రాథమిక వైద్యశాలలో చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్య కోసం పీలేరు తరలించారు. కాగా బాధితుడికి ప్రాణాపాయం లేదని తెలిసింది.

సంప్రదాయ వారసత్వాన్ని

# విస్మరించవద్దు..!

**కుప్పం, నారావారిపల్లిలో పైలెట్ ప్రాజెక్టు**

**ఏ.రంగంపేట-మంగళంపేట రోడ్డుకు రూ.8 కోట్లు**

**సోమశిల నుండి కల్యాణీ డ్యామ్‌కు నీరు**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**




చంద్రగిరి, జనవరి 15 ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగలకు సొంతూరు రావడమనే సంప్రదాయ వారసత్వాన్ని విస్మరించవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులతో పాటు బంధువులతో కలసి నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కుప్పం, నారావారిపల్లిలో పైలెక్టు ప్రాజెక్టు ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, సంపద, సంతోషాలను అందించడమే లక్ష్యమన్నారు. నారావారిల్లి క్లస్టర్ పరిధిలో 2560 నివాసాలు, 5200 మంది జనాభా వున్నారని అన్నారు. ఇందులో 286 మందికి ఇల్లు లేవన్నారు. ఏడాది కాలంలో ఇల్లు కట్టించి, 286 మంది గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తామన్నారు. సోమశిల నుండి కళ్యాణీ డ్యామ్‌కు నీటిని తరలించి ప్రతి ఇంటికీ కోళాయి కనెక్షన్‌తో 24 గంటలు నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉగాధి నాటికి ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ అమర్చనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చెత్త నుండి సంపద సృష్టి, వ్యవసాయం, పాడి పరిశ్రమ, మ్యాంగో గార్డెన్స్, ఉద్యానవనాలను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గాస్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. వీధిలైట్లు, డ్రైనేజీలు మెరుగైన నిర్వహణ, ఈ 5200 మందికి నాణ్యమైన వైద్య సేవలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఏ.రంగంపేటలోని హై స్కూల్‌ను శ్రీసిటీ వారి ఆధ్వర్యంలో రూ.1.10 కోట్లు వెచ్చించి మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. రవాణా మెరుగుదల కోసం ఏ.రంగంపేట నుండి భీమవరం మీదుగా మంగళంపేట వరకు రూ.8 కోట్లతో రోడ్డు నిర్మించనున్నట్లు తిపారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఏలు పులివర్తి నాని, మురళీమోహన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, శాప్ చైర్మన్ రవి నాయుడు, తుడా మాజీ చైర్మన్ నరశింహ యాదవ్, తెలుగుయువత మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీదర్‌వర్మ, డాలర్స్ దివాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా పార్వేట ఉత్సవం

**స్వామితరపున బాణాలు వేసిన అర్చకులు**





తిరుమల,జనవరి 15ప్రభాతవార్తప్రతినిధి:

కనుమపండుగను పురస్కరించుకుని ఆ రోజు సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీవేంకటేశ్వరస్వామి అడవిలో వేటాడటం ఆనవాయితీ. బుధవారం మధ్యాహ్నం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు. శ్రీకృష్ణస్వామి వేర్వేరు పల్లకీలపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పార్వేటమండపం వేంచేపుచేశారు. ఆలయ అర్చకులు,అధికారులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆస్థానం చేపట్టారు. అడవిలో జంతువులను ఈటెలతో వేటా డినట్లు అర్చకులు మూడుసార్లు ముందుకు వెళ్లి వెనక్కువచ్చి బాణాలు వేశారు. కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంక య్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ ముఖ్య అర్చకులు కిరణ్‌దీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదారు బాలసుబ్రమణ్యం, అర్చకులు, భక్తులు పాల్గోన్నారు.

### అమ్మవార్లను ప్రాధేయపడిన స్వామి

**-వేడుకగా ప్రణయకలహోత్సవం**

తిరుమల,జనవరి 15ప్రభాతవార్తప్రతినిధి:

స్వామి,అమ్మవార్లు వేర్వేరుగా పల్లకీలపై రావడం, అప్రదక్షణగా చేరుకోవడం వంటి ఆసక్తికర సన్నివేశాల నడుమ ప్రణయ కలహోత్సవం బుధవారం రాత్రి వేడుకగా జరిగింది. వైకుంఠ ఏకాదశికి ఆరవరోజు బుధవారం సాయంత్రం మలయప్పస్వామి పల్లకీ ఎక్కి మహాప్రదక్షణ మార్గంలో పుష్కరిణి వద్దకు,అక్కడకు శ్రీదేవి భూదేవి అమ్మవార్లు చెరోపల్లకిపై అప్రదక్షణగా స్వామివారికి ఎదురుగా రావడం, పూలచెండ్లను స్వామివారిపై విసిరి వేయడం వంటి సందర్భాలతో ఈ కార్యక్రమం జరిగింది. పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గోన్నారు.



### "వైకుంఠ"దర్శనానికి

## కొనసాగుతున్న భక్తులు



తిరుమల,జనవరి 15ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు ప్రశాంతంగా చేయిస్తున్నారు. ఐదురోజులుగా ఆన్‌లైన్‌లో పొందిన టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తీసుకుంటున్న దర్శన టోకెన్లుతో భక్తులు తిరుమలకు చేరుకుంటే వారికి ఆలయంలోనికి సాఫీగా క్యూలైన్లలో వచ్చేలా చూస్తున్నారు. తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్ల వద్ద తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల భక్తులేగాక తెలుగురాష్ట్రాల భక్తులు కూడా తిరుపతికి చేరుకుని రోజువారీగా 43వేల టోకెన్లు ప్రశాంతంగా అందుకుంటున్నారు. గత ఐదురోజులుగా 10వతేదీ వైకుంఠ ఏకాదశిన 60,094మంది భక్తులు, 11న ద్వాదశిన 53,103 మంది భక్తులు, 12న మూడోరోజు 70,966 మంది,13న 74,800మంది, 14న ఐదవరోజు 78వేలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించారు. బుధవారం సాయంత్రం వరకు 39 వేలమంది భక్తులు వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వరుసగా నాలుగురోజులు సెలవులు వచ్చినా పండుగల నేపధ్యంలో భక్తులు కూడా అంతంతమాత్రంగానే రాత్రి నుండి సాయంత్రం వరకు టోకెన్లను వచ్చినవాళ్ళు వచ్చినట్లే అందుకుంటున్నారు. మరుసటిరోజు దర్శనానికి వస్తుండటంతో ప్రశాంతంగా సాగుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు.

# ప్రచార లోపం 'ఫ్లెమింగో'కు శాపం



సిద్ధమవుతున్న ఫ్లెమింగో ఫెస్టివల్ వేదిక

సూళ్లూరుపేట, జనవరి 15 ప్రభాతవార్త

సూళ్లూరుపేట కేంద్రంగా పులికాట్, నేలపట్టుల విశిష్టతను చాటుతూ ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ప్రచారం కొరవడింది. గతంలో ఫ్లెమింగో ఫెస్టివల్ 2001లో ప్రారంభించినప్పటి నుంచి నిర్వహించినప్పుడల్లా ఫ్లెమింగో ఫెస్టివల్‌కు అటు అధికారులు, ఇటు ప్రజలు విశేష ప్రచారం కల్పించే వారు. ఒకవైపు మీడియా సమావేశాలు, మరోవైపు హోర్డింగ్‌లు, ప్రచార పోస్టర్లు, మైకుల ద్వారా ప్రచారం వంటి అంశాలను విస్తృతంగా నిర్వహించేవారు. ప్రస్తుతం పండుగ నిర్వహణకు మూడురోజులే గడువు ఉన్నప్పటికీ ఈ తతంగం ఏమీ కనిపించడం లేదు. తుతుమంత్రంగా పోస్టర్లు అయితే ఆవిష్కరించారు గాని, అవి ఎక్కడా అంటించడం జరగలేదు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గతంలో ఆవిష్కరించిన పోస్టర్లను అంటించడంతో పాటు ప్రధాన కేంద్రాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం వన్యప్రాణి విభాగం వారి హోర్డింగ్‌లు మాత్రమే సూళ్లూరుపేటలో కనిపిస్తున్నాయి. ఫ్లెమింగో ఫెస్టివల్ కోసం ముద్రించిన పోస్టర్లను తమిళనాడుకు తీసుకెళ్లి తమిళంలో ముద్రించి అక్కడి సందర్శకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేయడంలో భాగంగా అక్కడి మంత్రులను, ఇతర అధికారులను ఇందులో భాగస్వాములు చేసేవారు. ఇదిలావుంటే ఇప్పటివరకు వేదిక కానున్న జూనియర్ కాలేజి మైదానంలో స్టేజిలు, స్టాల్స్ కు సంబంధించిన పరికరాలు మాత్రమే సిద్ధం చేస్తున్నారు. మరోవైపు స్థానికంగా ఆహ్వానాలు అందజేసే ఆనవాయితీకి ప్రస్తుతానికి మంగళంపాడినట్లు కనిపిస్తోంది. అధికారులతో కమిటీలు వేశారే గాని వీరిలో స్థానికులను భాగస్వాములుగా చేయకపోవడంతో పండుగ వాతావరణం కనిపించడం లేదు. మూడురోజుల్లో పండుగ ఉన్నప్పటికీ ఇంతవరకు పండుగ హడావుడి కనిపించడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి 'ఫ్లెమింగో'కు కనీసం రెండురోజులు అయినా ప్రచారం కల్పిస్తారేమో వేచిచూడాల్సిందే. మొత్తంమీద ప్రచార లోపం 'ఫ్లెమింగో ఫెస్టివల్'కు శాపంగా మారనుందా అని పలువురు అంటున్నారు. అలాగే వరుణుడు పండుగకు అడ్డంకిగా మారుతాడా అన్నది కూడా సందేహంగా ఉంది.

### సమాధుల వద్ద తల్లిదండ్రులకు చంద్రబాబు ఘననివాళి



చంద్రగిరి, జనవరి 15 ప్రభాతవార్త:

చంద్రగిరి మండలంలోని సొంతూరు నారావారిపల్లిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి, నందమూరి వసుంధర, నందమూరి రామకృష్ణ, నారా ఇందిర, తేజశ్వనీ, లోకేశ్వరీ, శ్రీమాన్, కనుమూరి హైమావతి, సుచరిత, బంధువులతో కలసి సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలసి మొదట గ్రామదేవత దొడ్డి గంగమ్మను దర్శించుకున్నారు. అక్కడి నుండి కులదైవం నాగాలమ్మ గుడి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆదేవిధంగా తన తల్లి దండ్రులు నారా అమ్మణమ్మ, నారా కర్జూరనాయుడు సమాధుల వద్దకు చేరుకుని నివాళులర్పించారు. అనంతరం నారావారి ఇంటి ముంగిట నూతనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, నందమూరి బసవతారకం విగ్రహావిష్కరణ గావించి, పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.

# రంగంపేటలో జల్లికట్టు



చంద్రగిరి, జనవరి 15 ప్రభాతవార్త:

సంక్రాంతి సంబరాలలో భాగంగా బుధవారం ఆరేపల్లి రంగంపేట జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా ఆరేపల్లి రంగంపేట, పనపాకం పంచాయతీ, అరిగెలవారిపల్లిలో నిర్వహించిన పశువుల పందేరంలో యువకులు ఉత్సహంగా బరిలోనిలిచారు. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఎద్దు కొమ్ములకు పట్టీని కట్టి జనంలోకి వదలిపెడతారు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత_లను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే పోరాటమే చేశారు. ప్రసిద్ధిగాంచిన రంగంపేట జల్లికట్టు సంబరాలను సినీహీరో మంచు మనోజ్ దంపతులు

### నైనిటాల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు

## కుప్పంలో పూజలు

కుప్పం, జనవరి 15 ప్రభాతవార్త



ఉత్తరాఖండ్‌లోని లాల్కువా - బెంగళూరు మధ్య కొత్తగా నడిచే నైనిటాల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు కుప్పం రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ కేటాయించారు. దీంతో బుధవారం కుప్పం రైల్వేస్టేషన్‌కు రైలు చేరుకోగానే తెదేపా, జనసేన, బిజెపి నేతలు సాయిమాతా సేవా ట్రస్ట్ అధ్వర్యంలో నూతన రైలుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రైలు లోకో పైలట్, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. పవి త్ర ప్రదేశాలు అయిన గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బదరీనాథ్, ఢిల్లీ ప్రాంతాలకు ఈ రైలులో ప్రయాణించే అవకాశం ఉండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైలు ప్రతి మంగళవారం ఉదయం 9గంటలకు, సోమవారం మధ్యాహ్నం 12.30గంటలకు కుప్పంలో ఆగుతుందన్నారు. రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ వెంకటేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు సోమశేఖర్, వేలు, నేతలు సత్యేంద్రశేఖర్, కన్నన్, జాకీర్, మంజు,అప్పు, జనసేన నరేష్, బిజెపి శివశంకర్, బాలసుబ్రమణ్యం, సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు పాల్గొన్నారు.

### గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం

కాణిపాకం, జనవరి 15 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి మంగళవారం రాత్రి గ్రామోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించారు. కాణిపాకం ఆలయంలో మకర సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా స్వామివారికి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం పుష్పకావళ్ళు యువజన సంఘం ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం స్వామి వారం మూలవిరాట్‌కు ఉభయదారులచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే రాత్రి అర్చకస్వాములు సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాదాలను సమర్పించారు. అనంతరం అలంకరించిన మూషిక వాహనంపై స్వామి, అమ్మవార్లను వుంచి మంగళ వాయిద్యాలు నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ వాసు, అర్చకులు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు, ఉభయదారులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ఏటి పండుగ



నాయుడుపేట రూరల్, జనవరి 15 ప్రభాతవార్త

గతంలో నాయుడుపేటలో జరిగిన ఏటి పండుగను దాతల విరాళాలతోను, దాతృత్వం ఉన్న మంచి మనుషులతోను ఏటి పండుగ నిర్వహించేవారు. కానీ ఇటీవల ప్రభుత్వ, అధికార పండుగగా ఏటిపండుగను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15, 16, 17 తేదీల్లో కులమతాలకు, చిన్నాపెద్దా తేడాలేకుండా ఏటి పండుగ జరుపుకుంటున్నారు. ఏటి పండుగ తొలిరోజు బుధవారం భారీస్థాయిలో వేలాదిగా స్వర్ణముఖి నదికి తరలివచ్చారు. నాయుడుపేట పట్టణ ప్రజలే కాకుండా ఇటు పెళ్లకూరు, ఓజిలి, దొరవారిసత్రం తదితర మండలాలు, చెన్నై వాసులు కూడా రావడం విశేషం. వీటన్నింటికీ ప్రభుత్వం ఖర్చులతో జరుపుతున్నప్పటికీ ప్రస్తుతం మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న కటకం దీపిక వైసీపీకి చెందినవారు. ప్రస్తుత ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీకి చెందిన నెలవల విజయశ్రీ ఉన్నారు. ఏదిఏమైనా పట్టుదలతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నింటికన్నా ముఖ్యంగా ప్రథమ కుమారుడు నెలవల రాజేష్ పండుగలపై దృష్టి సారించి విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ 786 రఫీ మూడురోజులు జరిగే ఏటి పండుగలను విజయవంతం చేయడానికి పోలీసుల సహకారాన్ని కోరారు. ఈ మేరకు డిఎస్పీ చెంచుబాబు, సిఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి, పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# గిరి ప్రదక్షిణకు కదలిన భక్త జనం

శ్రీకాళహస్తి, జనవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుని గిరి ప్రదక్షిణకు ఈ ఏడాది భక్తులు తండోప తండాలుగా కదలి వచ్చారు.బుధవారం స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ సంప్రదాయబద్ధంగా,శాస్రోక్తంగా,కన్నుల పండువగా నిర్వహించారు.శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి,ఇఒ టి.బాపిరెడ్డి వవెంటరాగా ఉత్సవం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అంతేకాక సమయ పాలనతో ప్రారంభించటంతో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలతో ముడిపడి ఉందని ఈ ఉత్సవం రాబోవు శివరాత్రికి కైలాసగిరుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు తమ కళ్యాణానికి ఆహ్వానం అని స్థలపురాణంలో చెబుతున్నారు. అంతేకాక ఈ ఉత్సవానికి సంబంధించి గతంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విశదీకరించటమే కాకుండా. ఆయనే స్వయంగా గిరిప్రదక్షిణను నిర్వహించగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపధ్యంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చొరవ తీసుకున్నారు.ఇఒ టి.బాపిరెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు.

**ఉత్సవంలో కొత్తదనం:**

శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలోనిర్వహించే ప్రతి ఉత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ నేపధ్యంలో గిరి ప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉదయం ఉత్సవం తేరువీధిలోకి రాగా ఇక్కడ కోలాటాల బృందాలు, సంప్రదాయ సన్నాయి డోలు, మాస్‌ను ఆకట్టుకునే తప్పెట్ల మోతలు,డిజె సౌండ్ సిస్టం పాటలు ముందుకు సాగింది.స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దంపతులు,తెలుగుదేశం నాయకులు వెంటరాగా పోలీసులు డివైయస్‌పి నరసింహారావు సారధ్యంలో సిఐలు డి.గోపి,వెంకటేశ్వర్లు, తిమ్మయ్యలు వారి సిబ్బంది తో చక్కటి బందోబస్తు ఏర్పాటు చేసారు.మేళ తాళాలు మంగళవాయిద్యాలు,సంప్రదాయ నృత్యాలతో ఉత్సవం ఉత్సాహంగా సాగింది.

**వాడ వాడల్లో పూజలు:**

స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ సందర్భంగా జయరామారావు వీధిలో విశేష స్పందన వచ్చింది. సాధారణంగా పివిఆర్ గ్రూప్ కూడలి వద్ద ప్రతి ఏడాది భక్తులు నీరాజనాలు అందించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ శాంతారాంజెపవార్ ఇంటి వద్ద ఆయన కుటుంబాలకు చెందిన పివిఆర్ గ్రూప్స్ ఎండి ప్రతాప్‌రావు వి.పవార్, డైరెక్టర్లు పరమేశ్వరరావు వి.పవార్, జనార్ధన్‌రావు జె.పవార్ వారి సోదరులు విశేష హారతులందించారు. ఎన్‌టి ఆర్ నగర్‌లో ఇంటింటి వద్ద స్వామి అమ్మవార్లకు హారతులందించారు. కాగా తెలుగుగంగ కాలనీ వద్ద గల మండపంలో స్వామికి మొదటి విడది ఏర్పాటు చేసారు. పూజలు చేసారు హారతులందించారు.గిరి ప్రదక్షిణతో పాటు ఇఒ టి.బాపిరెడ్డి, ఎసి కస్తూరి, సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ రాజాలు



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

చౌడేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. ఎస్‌ఐ నాగేశ్వరరావు కథనం మేరకు...పుంగనూరుకు చెందిన బాలాజీ(39) ఈనెల 13న బోయకొండకు తన పల్లిలతో కలసి ద్విచక్రవాహనంపై వెళ్ళాడు. అమ్మవారి దర్శనార్థం తిరిగి ఇంటి ముఖం పట్టారు. ద్విచక్రవాహనంపై వస్తుండగా మార్గమద్యంలోని కొలింపల్లి సమీపంలోని ఒడ్డోని చింతతోపు క్రాస్ వద్ద వెనుకనే వస్తున్న ప్రైవేటు బస్సు ఢీకొన్నది. ఈప్రమాదంలో బాలాజీ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ అతన్ని చుట్టుపక్కలవారు 108సేవల ద్వారా పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న బాలాజీ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి బస్సు డ్రైవర్ వెంకట్రమణను అదుపులోకి తీసుకొని మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

## ఆటో నుంచి జారిపడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలు



చౌడేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త

ఆటో నుంచి జారిపడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలపాలైన సంఘటన బుధవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని పరికిదొన పంచాయతీ ఎనమసానిపల్లికి చెందిన గంగరాజు(52) వ్యవసాయ కూలీగా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో పనులు ముగించుకొని ఆటోలో గ్రామానికి బయలుదేరాడు. మామిడిమాను నుంచి ఎనమసానిపల్లికి వెళుతుండగా మార్గమద్యలోని కంపల్లిమిట్ట వద్ద ఆటోలో నుంచి ప్రమాదవశాత్తు కిందకుపడ్డాడు. గంగరాజు తలకు బలమైన గాయం కావడంతో చుట్టుపక్కల వారు 108సేవల ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## శ్రీరంగనాథ పత్నీ గోదాదేవి నమోస్తుతే...!



చౌడేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త

శ్రీరంగనాథ పత్నీ గోదాదేవి నమోస్తుతే...అంటూ భక్తులు మోకరిల్లారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల స్వయంభు వైష్ణవీమాత గోదాదేవీగా అవతారమెత్తింది. ధనుర్మాసాన్ని పురష్కరించుకొని ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి అమ్మవారికి వివిధ పుష్పాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం గోదాదేవిగా అలంకరణ గావించారు. చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఆలయ నిర్మాణదాత వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలందించి మౌలిక వసతులు సమకూర్చారు.

## జల్లికట్టులో పాల్గొన్న చల్లా రామచంద్రారెడ్డి



కల్లూరు, జనవరి 15, ప్రభాతవార్త

పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలంలో మంగళ పేట, కొత్తపేట నందు సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా బుధవారం జల్లికట్టును పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఆయనను స్థానిక నాయకులు, కార్యకర్తలు శాలువ కప్పి సన్మానించారు. అనంతరం జల్లికట్టును తిలకించారు.

## తెలుగు లోగిళ్ళలో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు

చౌడేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త



తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి సంబరాలు ఆకాశాన్నంటాయి. భోగి మంటల వెచ్చదనంతో మొదలైన సంక్రాంతి సంబరాలు కనుమతో ముగిశాయి. మండల వ్యాప్తంగా 3రోజుల పాటు సంబరాల్లో మునిగి తేలారు. పొట్టకూటి కోసం పొరుగు ప్రాంతాలకు వెళ్ళి వచ్చిన వారితో పల్లెసీమలు నిండుగా కనిపించాయి. మహిళలు రాత్రంతా ఇళ్ళముందు రంగవళ్ళుల అలంకరణలో నిమగ్నమయ్యారు. వ్యవసాయ జూదంలో ఓడిన రైతన్నలకు ఊరటనిచ్చి వెన్నుదన్నుగా నిలచిన పాడి ఆవులను అందంగా అలంకరించి వీధుల్లో ఊరేగించారు. సంక్రాంతిని సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

## బాలుడు అదృశ్యం



పుంగనూరు రూరల్, జనవరి 15, ప్రభాతవార్త

పట్టణంలోని నానబాల వీధికి చెందిన 8 ఏళ్ల తన కుమారుడు కనిపించలేదని తండ్రి చాంద్ బాషా ఫిర్యాదు చేశారు. బాలుడు మంగళవారం నుంచి కనిపించడం లేదని తెలిపారు. ఫోటోలో ఉన్న ఈ బాలుడు ఎవరికైన కనబడితే 9652827943 నెంబర్‌కుతెలియజేయాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు సయ్యద్ సుహేల్ బాషా విజ్ఞప్తి చేశారు.

## గుంజార్లపల్లిలో ఘనంగా పశువుల ప్రదర్శన

శాంతిపురం, జనవరి 15 ప్రభాతవార్త

మండలంలోని గుంజార్లపల్లి గ్రామంలో కనమ సందర్భంగా పశువుల ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా పశువులకు తువ్వాలు కట్టి పండగ నిర్వహించారు. యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ ప్రదర్శన తిలకించేందుకు సమీప గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## గణనాధునికి వెండి కవచం బహూకరణ



కాణిపాకం, జనవరి 15 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారికి ఓ భక్తురాలు మంగళవారం వెండి కవచాన్ని విరాళంగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన సురేఖ అనే భక్తురాలు 1.50 లక్షలు రూపాయల వ్యయంతో సుమారు రెండి కిలోల వెండితో ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి కవచాన్ని విరాళంగా అందజేశారు. ఈకవచాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దొరస్వామినాయుడు సేవలు మరువలేనివి

### - ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



కుప్పం, జనవరి 15 ప్రభాతవార్త

కుప్పం మాజీ ఎమ్మెల్యే, రెస్కో వ్యవస్థాపక ఛైర్మన్ దివంగత బిఆర్ దొరస్వామినాయుడు సేవలు మరువలేనివని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పంబస్టాండులో బుధవారం దివంగత బిఆర్ దొరస్వామినాయుడు తనయుడు రాష్ట్ర తెదేపా నేత, బిఆర్‌డి మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు అధ్వర్యంలో బిఆర్‌డి 25వ వర్థంతిని నిర్వహించారు. బిఆర్‌డి చిత్రపటానికి పూజలు చేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్‌ఎం మాట్లాడుతూ కుప్పం ప్రాంత అభివృద్ధికి ఆయన ఎమ్మెల్యేగా చేసిన సేవలు ఎంతో గొప్పవన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేత గోపీనాథ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, నేతలు డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, కన్నన్, బాబు, ఆర్‌ఆర్ రవి, ఆర్ముగం, ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు సోమశేఖర్, సెల్వరాజ్, బిజెపి శివశంకర్, భాగ్యలక్ష్మి త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తపేట కూర్మాయిపురంలో తెదేపా విస్తరణ కమిటీ సభ్యుడు కె.కన్నన్ అధ్వర్యంలో దివంగత బిఆర్ దొరస్వామి నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## గోసంరక్షణ మహా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్

పుంగనూరు రూరల్, జనవరి 15 ప్రభాతవార్త



అఖిల భారత గోసంరక్షణ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పి.అయూబ్ ఖాన్ నియామకమయ్యారు. బుధవారం పుంగనూరు పట్టణం కొత్తయిండ్లు సాయిబాబా మందిరంలో జరిగిన సమావేశంలో ఆయనను పట్టణానికి చెందిన పలువురు బీసీ సంఘ నాయకుడు, మత్స్యకారుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కృష్ణమూర్తి మాట్లాడుతూ జాతీయ సంపద అయిన గోవులను సంరక్షించేందుకు దేశంలో చట్టాల సమర్థవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి టీవీఎస్ భక్తవత్సల రాజు, ఎర్రప్పయాదవ్‌లు నియామక పత్రాన్ని అయూబ్ ఖాన్ కు అందజేశారు. అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, గో సంరక్షణకు ప్రజలందరి సహకారం అవసరమని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఖండ్ విభాగ నాయకుడు త్రిమూర్తి రెడ్డి, బిజెపికి చెందిన విజయభాస్కర్ రెడ్డి గంగరాజు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పుంగనూరుకు రమ్మని పరిణిత పత్రీజీకి ఆహ్వానం

పుంగనూరు, జనవరి 15, ప్రభాతవార్త

పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకులు సుభాష్ పత్రీజీ కుమార్తె, పిరమిడ్ మాస్టర్ పరిణిత పత్రీజీ పుంగనూరు ధ్యాన కేంద్రాల పర్యటన కో ఆహ్వానించామని పిరమిడ్ మాస్టర్, బహుజన సంఘ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఏ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు కలికిరి జేతవనంలో జరిగిన పౌర్ణమి ధన కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరిణత పత్రీజీని పుంగనూరు పిరమిడ్ ధ్యాన కేంద్రాల అభిమానుల కోరిక మేరకు పుంగనూరు పర్యటనకు రమ్మని ఆహ్వానించమని తెలిపారు.

## జిల్లా కేశఖండన శాలల జెఏసీ కన్వీనర్‌గా నిరణ్‌కుమార్



తవణంపల్లె, జనవరి 15 ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆలయాల నాయీ బ్రాహ్మణ బార్బర్స్ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ(జెఏసీ) చిత్తూరు జిల్లా కన్వీనర్‌గా సన్నగాల నిరణ్‌కుమార్ (శ్రీఅర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల విజయవాడలో ఏపీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆలయాల నాయీ బ్రాహ్మణ బార్బర్స్ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ(జెఏసీ) నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్‌గా నిరణ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు ఆసంఘం నాయకులు తెలిపారు. ఈమేరకు నిరణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కేశఖండనశాలల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు 25 వేల రూపాయల వరకు జీతాలు పెంచడం పట్ల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లాలో కేశఖండన శాలల్లో పనిచేస్తే నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నిరణ్‌కుమార్ తెలిపారు.

## వరసిద్ధుని దర్శించుకున్న చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల

కాణిపాకం, జనవరి 15 ప్రభాతవార్త:



చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్‌నాయుడు కుటుంబ సమేతంగా బుధవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. తన జన్మదినం సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించకునా న్నరు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రవి, బాలాజి నాయుడు, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్ క్లబ్ టోర్నీలో విజేతలు సురేంద్ర, కరీమ్




పాకాల, జనవరి 15, ప్రభాతవార్త

పాకాల స్థానిక క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక తిరుపతి టౌన్, ఆఫీసర్ క్లబ్లు మూడు రోజులుగా జరిగిన ఎస్ నాగమణి మెమోరియల్ లాంగ్ టెన్నిస్ టోర్నమెంటు ఆదివారం ముగిసింది. 40+విభాగంలో పాకాల రైల్వే క్లబ్ కు సంబంధించిన సురేంద్ర నాయుడు, కరీం రాయలసీమ విజేతలుగా గెలవడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సంస్కృత విద్యాపీఠం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి చేతులు మీదుగా విన్నర్స్‌ట్రోఫీని, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె రామచంద్ర క్రీడా భారతి సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర ప్రసాద్ కార్యదర్శి డి రవి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మాజీ గంగమ్మగుడి ఛైర్మన్‌చే గ్రామస్తులకు పట్టువస్త్రాలు పంపిణీ

కుప్పంరూరల్, జనవరి 15 ప్రభాతవార్త



కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర బుధవారం భైరుగానిపల్లి గ్రామస్తులకు పట్టువస్త్రాలు పంపిణీ చేశారు. ఈనెల 20వతేది తన కుమార్తె నైషి వివాహంను పురస్కరించుకుని గురువారం తొలుత భైరుగానిపల్లి గ్రామ దేవత శ్రీ ఊరిగంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం చేతుల మీదుగా భైరుగానిపల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి మహిళలకు పసుపు,కుంకుమ, పట్టుచీరలు అందించారు. కార్యక్రమంలో నేతలు సర్దార్ బాషా, కన్నన్, స్థానికులు పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీకి యత్నం.. దొంగకు దేహశుద్ధి

కుప్పం, జనవరి 15 ప్రభాతవార్త

కుప్పం పట్టణం ప్యాలస్ రోడ్‌లో బుధవారం పట్టపగలే ఓ గుర్తు తెలియని వ్యక్తి ఓ ఇంట్లో చోరీకి పాల్పడగా ఇది గమనించిన స్థానికులు అతన్ని పట్టుకుని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్ప గించారు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వాడిగా భావిస్తున్న ఓ వ్యక్తి ప్యాలస్ రోడ్‌లోని ఓ ఇంట్లో ప్రవేశించి చోరీకి యత్ని ంచి పట్టుబడ్డాడు. అతనికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పట్టపగలే కుప్పంలో దొంగ చోరీకి యత్నించడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పోలీసు అధికారులు పట్టణంలో పటిష్ట గస్తీని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 8 కిలోల గంజాయి స్వాధీనం.. ఐదుమంది అరెస్ట్

వి.కోట, జనవరి 15 ప్రభాతవార్త



అక్రమంగా గంజాయి విక్రయాలు చేపడు తున్న ఐదుమందిని అరెస్ట్ చేసి ఎనిమిది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ తెలిపారు. వి.కోట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లా డారు. వి.కోటకు చెందిన ఓ లారీ యజ మాని మన్యం జిల్లా నుంచి గంజ ాయిని అక్రమంగా తరలించి విక్రయించేవాడన్నారు. అందిన సమాచారంతో లారీ యజమానితో సహా మరో నలుగురిని అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో ముగ్గురు వి.కోట, ఇద్దరు బైరెడ్డిపల్లి మండలాలకు చెందిన వారని గుర్తించామన్నారు. వారినుంచి ఎనిమిది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో సిఐ సోమశేఖర్‌రెడ్డి, ఎఎస్సై మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

## నందివాహనంపై ఊరేగిన స్వయంభునేశ్వరుడు

తవణంపల్లె, జనవరి 15 ప్రభాతవార్త:



మకర సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా మండలలోని అరగొండలో వెలసిన శ్రీస్వయంభునేశ్వ రాల యంలో బుధవారం స్వామివారికి నందివాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారి మూల విరాట్‌కు అర్చకులు శాస్త్రో క్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే పార్వతీ సమేతుడైన స్వయంభునేశ్వరుడు సర్వాలంకృతులై నంది వాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల ఘనంగా ఊరేగారు. ఈ సందర్భంగా నారికేళ కర్పూర హారతులతో భక్తులు మొక్కులు తీర్చుకు న్నారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు దేవస్థానం తరపున తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## డయేరియా విష జ్వరాల ముంగిట్లో పాకాల

పాకాల, జనవరి 15, ప్రభాతవార్త





పాకాల మండలం స్థానిక ధర్మరాజుల గుడి వీధిలో మంచి నీటి పైప్ లైన్‌తో పాటు మురికి కాలువ నీరు కలిసి నిత్యం పట్టణ ప్రజలకు నీటిని సర ఫరా అవుతున్న తమ కేమీ పట్టదు అంటున్న పంచాయతీ సిబ్బంది. లక్షల్లో ఆదాయం ఉన్న పంచాయతీ వారు కనీసం పైపులైను మరమ్మత్తులు చేయలేకపోవటం మరోవైపు మంచి నీటి కొళాయి ముందే చెత్త పేరుకుపోయి ఉన్న పట్టించుకునే నాధుడే కరివయ్యారు అని స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఎక్కడ కూడా అధికారులు విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇది ఇలానే కొనసాగితే నగర వాసులకి పెద్ద ఆరోగ్య సమస్యలు తలెత్తితే పాకాల పంచాయితీ వారే బాధ్యత తీసుకోవాలి అని స్థానిక ప్రజలు అంటున్నారు.

# తిరుపతి డివిజన్

# గ్రామాల్లో కన్నులపండువగా గిరిప్రదక్షిణ వేడుకలు

## శివయ్యసేవలో సినీ హిరో పూజలు



శ్రీకాళహస్తి,జనవరి 15 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం ప్రముఖ వర్ధమాన సినీ నటుడు కృష్ణసాయి కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయాధికారులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కృష్ణసాయి మాట్లాడుతూ ఇటీవల విడుదలైన జూయల్ ధీప్ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. విభిన్న కథాంశంతో ఉన్న ఉన్న ఒక క్రైమ్ సనిమాలో త్వరలోనే నటించనున్నట్లు కృష్ణసాయి తెలిపారు. తాను ఓ జాతీయస్థాయిలో ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. తనసినిమాలు విజయవంతం అయి తాను అత్యున్నత స్థాయికి ఎదగాలని ముక్కంటీశుని దర్శించుకున్నానన్నారు. కాగా స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న ఆయనకు మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక ఆశీర్వచనాలు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు.

## స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన ఉభయదారులు

### -విరివిగా అన్నదానాలు

తొట్టంబేడు, జనవరి 15 ప్రభాతవార్త

ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమపండుగ రోజున నిర్వహించే గిరిప్రదక్షిణ వేడుక అత్యంత ప్రజాదరణ పొందుతోంది. ఈనేపధ్యంలో స్వామి అమ్మవార్లు బుధవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి బోయిలపై వెళ్లడంతో కన్నులపండువగా సాగింది. ఆలయం నుంచి బయలుదేరిన తర్వాత తొట్టంబేడు మండలంలోని రామచంద్రాపురం, శివనాధపురం, కొత్తకండ్రిగ, చిట్టత్తూరు, లక్ష్మిపురంల వద్ద స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పందిళ్ల వద్ద వీరిని కొలువుతీరుస్తారు. గ్రామాల్లో ఉన్న ఉభయదారులు స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు చేసుకుంటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. రామచంద్రాపురం గ్రామస్తులు ఇ.సుబ్బలక్ష్మమ్మ,మహదేవయ్య, గోపి కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించి ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు చేయించారు.

పల్లకిలో స్వామిఅమ్మవార్లుకు పట్టువస్త్రాలకు అందించి పూజలు నిర్వహించారు. ఓవైపు భక్తులు గిరిప్రదక్షిణకు అశేషసంఖ్యలోతరలిరావడంతో సందడి నెలకొంది. స్వామివారికి పూజలు నిర్వహించే చోట భక్తులకు పులిహోర,చక్కెరపొంగలి, దద్ధోజనం, మజ్జిగ, నిమ్మరసం పంపిణీ వంటివి నిర్వహించారు. రామచంద్రాపురం వద్ద ఉభయదారులు గోపి కుటుంబసభ్యులు భక్తులకు పులిహోర, పెరుగన్నం పంపిణీచేశారు. తరఫున భక్తులకు గుగ్గుళ్లు,మజ్జిగను పంపిణి చేసారు. ప్రతి ఏడాది అంగరరంగ వైభవంగానిర్వహించే కార్యక్రమం కన్నులపండువగా సాగింది. మహాశివరాత్రి



రైటప్స్-స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న ఉభయదారులు

బ్రహ్మోత్సవాల్లో జరిగే స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవానికి ముక్కోటిదేవతలను ఆహ్వానించడానికే గిరిప్రదక్షిణ జరుగుతుంది. ఏది ఏమైనా బుధవారం గిరిప్రదక్షిణ కన్నులపండువగా జరిగింది. ఉత్సవ మూర్తుల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ నరసింహమూర్తి, సిఐలు గోపి, వెంకటేశులు, తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాధనాయుడు, ఎఎస్ఐ లోకనాధం, పోలీసు సిబ్బంది, ప్రత్యేక పోలీసులు బృందం బందోబస్తును చేపట్టారు. కాగా ఇర్లకిషోర్ కుమారులు హేమంత్, మహేంద్రల పేరుపై స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తిరుపతి డివిజన్

## పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

### -సిఎం,మంత్రిని కలసిన ఈశ్వర్‌రెడ్డి



తిరుపతి(రవాణ), జనవరి 15 ప్రభాతవార్త: పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కార్యకర్తలకు అండగా నిలబడినవారికి పార్టీ ఎప్పుడూ వెన్నంటి ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేశ్ తెలిపారు. సంక్రాంతి పర్వదినాన తిరుపతి శుభం ఈవెంట్స్ అధినేత ఆవుల ఈశ్వర్‌రెడ్డి నారావారిపల్లిలో మర్యాదపూర్వకంగా సిఎం, మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకోసం చేస్తున్న కృషి, సేవలను సిఎంకు వివరించారు. అంతేగాక తిరుపతివాసులకు తనవంతుగా సేవలందిస్తున్నట్లు తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని, ప్రజలకు మంచి పనులు చేయాలని మంత్రి లోకేశ్ ఈశ్వర్‌రెడ్డికి సూచించారు. అనంతరం సిఎం, మంత్రికి ఈశ్వర్‌రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## అందరినీ కలుపుకెళ్ళి పార్టీకోసం పనిచేస్తా

### -వైసిపి యువజనవిభాగం అధ్యక్షుడు ఉదయవంశీ



తిరుపతి(రవాణ), జనవరి 15ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో పార్టీలో యువతను మరింతగా భాగస్వామ్యం చేసి, అందరినీ కలుపుకెళ్లి పార్టీని బలోపేతం చేసేదిశగా పనిచేస్తానని వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ వంశీ తెలిపారు. వైసిపి యువజన విభాగం అధ్యక్షుడుగా నియమితుల్ని చేయడం తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ పదవి రావడానికి తనకు సహకరించిన ఉమ్మడిచిత్తూరుజిల్లా వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా యువతతో కలసి వెళ్తానన్నారు.

## రూ.4లక్షల వెండి నాగపడగల బహూకరణ



శ్రీకాళహస్తి,జనవరి 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. బుధవారం మహాబూబ్‌నగర్ బోధపూర్‌కు చెందిన భక్తులు విలువైన నాగపడగలను అందించారు. నిత్య భక్తులైన కేతన సాయి కుమార్ కుటుంబ సభ్యులు స్వామి అమ్మవార్లను దర్శిం చుకున్నారు. తరువాత మొక్కు తీర్చుకొనుటకు ఆలయాధికారులను వివరించగా రూ.4లక్షల విలువ కల్గిన నాగపడగలను, శంకును బహూకరించారు. వీటిని ఆలయ అకౌంటెంట్ యుగంధర్‌కు అందించారు. ఈ కార్యక్రమాల్లో నాగమల్లి విజయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గో పూజలు



శ్రీకాళహస్తి,జనవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయం సారధ్యంలో కనుమ పండగ సందర్భంగా బుధవారం గోశాలలో ఇఓ టి.బాపిరెడ్డి ఆదేశాలతో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరా లయానికి బిక్షాల గాలిగోపురం పక్కన సప్త గోకులం ఏర్పాటు చేసారు. కాగా భరద్వాజ తీర్థంలోని గోశాలలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసారు. వేదపండితులు నారాయణన్ వేద మంత్రాలను పఠిస్తుండగా ఏర్పాట్లను శ్రీహరి పర్యవేక్షించారు. గోవులకు ప్రత్యేకంగా

## కన్నుల పండువగా గ్రామోత్సవం



శ్రీకాళహస్తి,జనవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం గిరి ప్రదక్షిణం ముగింపు సందర్భంగా రాత్రి పట్టణంలో అంగరంగ వైభవంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్స వాన్ని నిర్వహించారు. స్వామి అమ్మవార్లతో పాటు సుమారు 25 కిలో మీటర్ల దూరం పయనించిన భక్తులు వెంట రాగా సంప్రదాయ మేళ తాళాలు, తప్పెట్ల మోతతో కేరళా వాయిద్యాల మోతతో దద్దరిల్లింది. స్వామి అమ్మవార్ల ఉత్స వాన్ని టెంపుల్‌ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షణలో సాగింది. ఈ సారి ఉత్స వాల్లో ఇఓ టి.బాపిరెడ్డి భక్తులు తిలకించే రీతిలో సమయ పాలనను పాటించారు. దాంతో ఉదయం గిరి ప్రదక్షిణ రాత్రి గ్రామోత్స వం ఎంతో ఆకర్షణీయంగా మారింది.

## దావోస్ సదస్సుకు సిఎం బృందంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్



కుప్పం, జనవరి 15 ప్రభాతవార్త : స్విట్జర్లాండ్ దేశంలోని దావోస్ నగరంలో ఈనెల 22వతేది నుంచి జరిగే అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు కు హాజరయ్యే సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వం వహించే రాష్ట్ర అధికార బృందంలో యువ ఐఎఎస్ అధికారి, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌కు చోటు దక్కింది. ఈ సదస్సు కు సిఎం చంద్రబాబునాయుడు,రాష్ట్ర ఐటి శాఖమంత్రి నారాలోకేష్‌తో పాటు ఎంపికచేసిన అధికార బృందం దావోస్‌కు వెళ్లనుంది. ఈ బృందంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ చోటు దక్కించుకున్నారు. ఇటీవలే కుప్పం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై విజన్ 2029 డాక్యుమెంట్‌ను కడ పిడి వికాస్ మర్మత్ రూపొందించగా సిఎం చంద్రబాబునాయుడు ఆవిష్కరించిన విషయం విదితమే.

## ఘనంగా పశువుల పండుగ సంబరాలు



నారాయణవనం, జనవరి 15 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాలలోను సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడవరోజు బుధవారం పశువుల పండుగను ప్రజలు వాడవాడల ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్లముందు రంగులముగ్గను ఆకట్టుకొనే విధంగా వేశారు. పశువుల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం శ్రీదేవి,భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరున్ని తిరుచ్చివాహనంపై అధిరోహించి గ్రామవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ప్రధానఅర్చకులు శ్రీధర్‌భట్టా చార్య, నరసింహరాఘవ భట్టాచార్య, శ్రీనివాసభట్టాచార్య, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు గిరి ప్రదక్షణకు టిటిడి ఏర్పాట్లు పూర్తి :**

మండల కేంద్రంలోని చంపకవల్లీ సమేత పరాశారేశ్వరస్వామి, సముదాయంలో వెలసిన మరగదవల్లీ సమేత అగస్త్రీశ్వరస్వామి వారు సంక్రాంతి ఉత్ సవాల్లో చివరి నాల్గవరోజు గురువారం గిరిప్రదక్షణకు వెలుతారని ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. ఉదయం 5 గంటలకు నారాయణవనం నుంచి చంపకవల్లీ సమేత పరాశారేశ్వరుడు, 8గంటలకు సముదాయం నుంచి మరగదల్లీ సమేత అగస్త్రీశ్వర స్వామి,అమ్మవార్లు గిరిప్రదిక్షణకు బయలుదేరు వెళ్లడం వల్ల ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అలాగే గిరిప్రదక్షణ సందింపు గోవిందప్ప నాయుడు కంద్రిగలోను, తుంబూరులోను జరుగుతుందన్నారు. గిరిప్రదక్షణకు పాలమంగళం ఉత్తరపుకంద్రిగలో వెలసిన కమలవల్లీ సమేత పాలేశ్వరస్వామి వారిని కూడా గిరిప్రదక్షణకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

## వరసిద్ధుని సేవలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, జనవరి 15 ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శివశంకరి గౌడ కుటుంబసమేతంగా శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరెండెంట్ వాసు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట స్థానిక ఎస్సై ధరణీదర, టెంపుల్ ఇన్స్ పెక్టర్ రవి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి ఆటల పోటీల్లో బహుమతుల ప్రదానం

కేవీబీ పురం, జనవరి 15 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలం రాయపేడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంక్రాంతి ఆటల పోటీల్లో విజేతలైన చిన్నారులకు పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పర్వదినాన రాయపేడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్, రన్నింగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, గని బ్యాగ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు మండలంలోని సీనియర్ జర్నలిస్టు కేవీబీ పురం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మునిభాస్కర్, ప్రజాశక్తి విలేకరి డిల్లీబాబు, పాఠశాల మాజీ చైర్మన్‌మురళి, ఉపాధ్యాయుడు రఘు చేతుల మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి జనార్ధన్, రాయపేడు గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ దాసరి అనిత యాదవ్, లహరి యాదవ్, సౌమ్య యాదవ్, రమేష్ యాదవ్, సంజన, బాలయ్య, నాగూర్, చిరంజీవి పాల్గొన్నారు.

## అన్న పూర్ణసమేత నీలకంఠేశ్వరుని గిరి ప్రదక్షిణం

### -శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం



శ్రీకాళహస్తి రూరల్, జనవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామిల కైలసగిరిల ప్రదక్షిణం బుధవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సందర ్భంగా శ్రీకాళహస్తీశ్వం స్వామి అమ ్మవార్ల గిరిప్రదక్షిణం నిర్వహించడం అనవాయితీ. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధ ఆలయం అయిన ఊరందూరు నుంచి ప్రతి ఏడాది వచ్చే అన్నపూర్ణసమేత నీలకంఠేశ్వరస్వామిల గిరి ప్రదక్షిణం అంగరంగవైభవంగా ఏర్పాటు చేశారు. ఉదయం ఊరందూరు గ్రామంలో స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు జనార్ధన్‌శర్మ అఖండ హారతిని ఇచ్చారు. ఉత్స వాన్ని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు గ్రామంలో వెంటరాగా మేళతాళాలు, తప్పెట్ల మోతతో భారీ ఎత్తు న బాణసంచాను కలుస్తూ ప్రారంభించారు. పట్టణంలో స్వామిఅమ్మవార్లకు భక్తులు అఖండ హరుతులు ఇచ్చారు. కొంత కాలం స్వామి అమ్మవార్లతో పాటు సాగిన గిరిప్రదక్షిణం ఎందుకో ప్రస్తుతం వేర్వేరుగా సాగుతుంది. స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణతో సుమారు 23 కిలో మీటర్లు 15 గ్రామాల ప్రజలు పరవశించారు. పులకరించి దర్శించుకున్నారు.

**వాడ వాడల్లో విశేష హారతులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్స వాల్లో కనుమ సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ ఎంతో ప్రాశస్త్యాన్ని కల్గి ఉంది..పట్టణంలోని అడుగు దుగునా భక్తులు హారతులిచ్చారు. తేరువీధిలోని అలయ ప్రధానార్చకులు స్వర్గీయ అయ్యావుగురుకుల్ అనే బాబూ గురుకుల్, ఇంటి వద్ద ఉత్స వాన్ని ఆపి విశేష హారతులిచ్చారు. జయరామారావువీధి, వెలమపాళెం వద్ద మహిళలు భారీ సంఖ్యలో స్వామి అమ్మవార్లకు హారతులిచ్చారు. వీధుల్లో ముగ్గులతో ముస్తాబు చేశారు. మామిడితోరణాలతో స్వాగతం చెప్పారు. అలాగే తెలుగుగంగ కాలనీలోని నాలుగుకాళ్ళమండపం వద్ద ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు స్వాగతం పలికారు. అంజూరు వారి మండపం వేదాం, దక్షిణ కాళి మాత ఆలయం వద్ద గ్రామస్థులు భారీ ఎత్తున స్వామి అమ్మవార్లకు స్వాగతం పలికారు. పూజలందించారు. స్వామి అమ్మవార్ల కృపాకటాక్షాలు కలగాలని వేడుకున్నారు.

## ప్రమాదకరంగా... ప్రధాన రహదారి



కేవీబీ పురం, జనవరి 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి వయా పిచ్చాటూరు ప్రధాన రహదారి ఇటీవల సంభవించిన తుఫాను దాటికి పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో ద్విచక్రవాహన దారులతో పాటు వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత శాఖ ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లివెతుతున్నాయి. ప్రధానంగా మండలంలోని కోవనూరు, తిమ్మ సముద్రం, ఎంఎ రాజులకండ్రిగ, రాయపేడు, సదాశివపురం, కాట్రపల్లి, శ్రీనివాసపురం, ఆరె గ్రామాల వద్ద పాదాచారులు కూడా నడవలేని స్థితిలో ప్రధాన రోడ్డు మార్గం వర్షం దాటికి దెబ్బతింది. వర్ష ప్రబావం తగ్గుముఖం పట్టి నెల రోజులు కావస్తున్నా ఇంత వరకు ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో ప్రతిరోజు ప్రమాదాలు చోటు చేసుకుని వాహన దారులు గాయాలపాలవడంతో పాటు ప్రాణాలను కోల్పోవాల్సి న దుస్థితి ఏర్పడిందని మండల ప్రజలు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు పనులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ధనంజయరెడ్డి



కేవీబీ పురం, జనవరి 15 ప్రభాతవార్త: వైసీపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా కేవీబీ పురం మండలం, ఆరె గ్రామానికి చెందిన సీనియర్ నేత ధనంజయరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ప్రకటన చేసింది. కేవీబీ పురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, సర్పంచ్‌గా, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలు పని చేశారని తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ ఈ పదవి కట్టబెట్టడం సంతోషంగా ఉందని, పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకి పదవి దక్కడంలో కృషి చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, సత్యవేడు సమన్వయకర్త రాజేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కారు ఢీకొని స్కూటరిస్టు మృతి





చంద్రశేఖర్‌రాజు

వడమాలపేట, జనవరి 15 ప్రభాతవార్త: స్కూటర్‌పై వెళుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వడమాలపేట మండల పరిధిలోని కదిరిమంగళం మలుపు వద్ద బైపాస్ రోడ్డులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... వడమాలపేట మండలం జానావారి కొట్టాల గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రాజు తిరుపతిలో ప్రైవేటు ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఆయన కుటుంబం గత కొన్నేళ్లుగా తిరుపతిలో నివాసం ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం తిరుపతి నుంచి స్కూటర్‌పై స్వగ్రామమైన జానావారి కొట్టాల గ్రామానికి వస్తూ కదిరిమంగళం వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా ఢీకొంది. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్‌రాజు (57) అక్కడికక్కడే మృతి చెందాడు. వడమాలపేట ఎస్ఐ ధర్మారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారెడ్డి తెలిపారు.

## మంత్రి లోకేష్‌ని కలసిన దుగ్గినేని



వడమాలపేట, జనవరి 15 ప్రభాతవార్త: చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి దుగ్గినేని ధనంజయులునాయుడు బుధవారం నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. మంత్రికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా సంక్రాంతి సంబరాలు



విజయపురం, జనవరి 15 ప్రభాతవార్త: మండలంలో మంగళవారం సంక్రాంతిని, బుధవారం కనుమను వైభవంగా జరుపుకున్నారు. సంక్రాంతి పురస్కరించుకుని మండలంలో యువత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని జగన్నాథపురంలో శ్రీరామ నామక్షేత్రంలో, పన్నూరులో ఆనందవల్లి ఇష్టకామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయపురం, కోసలనగరం, జంబాడలో పిల్లలకు మ్యూజికల్ డ్యాన్స్, పాటల పోటీలు నిర్వహించారు. పాతార్కాడులో పిల్లలకు ఆటలు,పాటలు, మ్యూజికల్‌చైర్, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. వ్యవసాయ పనిముట్లను శుభ్రం చేసి వాటికి సంక్రాంతి పూజలు నిర్వహించారు. మండలంలోని నారపరాజుకండ్రిగలో మాజీ నగరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శోభారామకృష్ణమ రాజు క్రికెట్ టోర్నీ నిర్వహించి విజేతగానిలిచిన మల్లారెడ్డి కండ్రిగ టీంకు నగదు బహుమతి రూ.5 వేలు, రన్నర్‌గా నిలిచిన టీంకు నగదు బహుమతి రూ.3 వేలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జ్యోతిప్రకాష్, ప్రవీణ్‌కుమార్, త్రినాథ్,నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు పాయసం వితరణ



శ్రీకాళహస్తి రూరల్,జనవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహించే గిరి ప్రదక్షిణలో భాగంగా బుధవారం భక్తులకు స్వయంభువు (సాంబ్రాణిస్వామి) నోరు తీపి చేయించారు. వేయిలింగాల కోన వద్ద ఏర్పాటు చేసిన గోశాల వద్ద భక్తులకు పెసలపప్పు బెల్లం, జీడి పప్పుతో తయారు చేసిన పాయసం, బెల్లంతో తయారు చేసిన పానకంను వేలాది మంది భక్తులకు వితరణ చేసారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు విశేషంగా భక్తులకు అందించారు. ఓ వైపు వేయిలింగాల కోన వద్ద మరో వైపు టూరిస్టు బస్టాండు సమీపంలోని సుబ్రమణ్యం స్వామి ఆశ్రమంలో ఉదయం నుంచి వచ్చిన వేలాది మంది భక్తులకు భోజనాలు,అంబలి,పాలుపంపిణి చేసారు.

## అంజూరువారి మండపం వద్ద అన్నదానం... పర్యవేక్షించిన ఇఓ



శ్రీకాళహస్తి,జనవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయం నిర్వహించిన గిరి ప్రదక్షిణ సందర్భంగా బుధవారం మున్సి పల్ సిబ్బంది భక్తులకు అంజూరు వారి మండపం వద్ద భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేసారు. గతం కన్నా భిన్నంగా ఈ ఏడాది హాజరైన వేలాది మంది భక్తులకు అన్ని రకాల భోజనాలు దేవస్థానం ఏర్పాటు చేసారు.గతంలో కేవలం బోయిలు, ఉద్యోగులకు మాత్రమే భోజనాలు ఏర్పాటు చేసే వారు. మధ్యాహ్నం భక్తులకు భోజనాలను ఇఓ టి.బాపిరెడ్డి ప్రారంభించారు. భక్తులకు సంబంధించిన భోజనాలను రుచి చూసి వడ్డించారు. ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఓ ఎన్‌వి కృష్ణారెడ్డి, ఎసి కస్తూరి,టెంపుల్ ఇన్స పెక్టర్ హరి, సిఎస్ఓ నాగభూషనం యాదవ్‌లు పర్యవేక్షించారు. ఈ నేపధ్యంలో అంజూరు వారి మండపం వద్ద అన్న ప్రసాదాన్ని సామూహిక బంతిని ఏర్పాటు చేసారు..

## 17న ఫ్లెమింగో ఫెస్టివల్... క్రీడా పోటీల ఎంట్రీ కొరకు ఆఖరు

తిరుపతి క్రీడ, జనవరి 15 ప్రభాతవార్త : ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 18 నుండి 20వ తేది వరకు క్రీడా పోటీలను గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, హోలీక్రాస్ హై స్కూలు సూళ్లూరుపేటలో జరిపేందుకు నిర్వాహకులు నిర్ణయించారని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా వారు మాత్రమే ఈ పోటీలకు అర్హులు. క్రీడలలో పాల్గొను వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫోటోతో ఎంట్రీ ఫామ్‌ను నింపి తమ వెంట తీసుకొనిరావాలన్నారు. కబడ్డీ, వాలీబాల్, గవర్న మెంట్ జూనియర్ కాలేజీ సూళ్ళూరుపేటలో, త్రోబాల్, టెన్నికాయిట్ స్త్రీలకు హోలీ క్రాస్ హైస్కూల్ సూళ్ళూరుపేట, అండర్ 15 బాలురకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో హోలీ క్రాస్ హైస్కూల్ వేదికగా క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల క్రీడాంశములలలో పాల్గొనే వారు తమ జట్ల ఎంట్రీ ఫామ్‌ను ఈ నెల 17వ తేది సాయంత్రం5 గంటల లోపు భాస్కర్ 9347038584, మునస్వామి 9966081144, కోచ్ గోపి 9059606346 నంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పట్టీల కోసం పోటెత్తిన యువత... ఉత్కంఠభరితంగా జల్లికట్టు



రామచంద్రాపురం, జనవరి 15 ప్రభాతవార్త: పట్టీలను కైవశం చేసుకునేందుకు పోటెత్తిన యువత పోరాటం చేశారు. సంక్రాంతి సంబరాలలో అరుదైన ఘట్టం పశువుల పండుగను గ్రామీణ యువత ఉత్స హంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని బొప్పరాజుపల్లిలో జల్లికట్టు సంబరాలను వైభవంగా నిర్వహించారు. పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పోరాటమే చేసింది. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగ రోజున ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహించారు.

## వరదబాధితులకు రూ.2.50లక్షల చెక్కు పంపిణీ



శ్రీకాళహస్తి, జనవరి15 ప్రభాతవార్త : విజయవాడ వరదబాధితుల సహాయార్ధం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డికి తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు నింద్ర సుధాకర్ సొంతంగా రూ.లక్ష విరాళంతో పాటు లాడ్జీల యజమానులందరు కలసి మరో1.50లక్షలు చెక్కును అందించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి సుధాకర్‌ను అభినందించారు. దీంతో ఈచెక్కును ఎంఎల్ఏ ముఖ్యమంత్రికి చంద్రబాబు నాయుడుకు అందించారు. కార్యక్రమంలో నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణలో పోలీసుల సేవలు బేష్



తొట్టంబేడు, జనవరి 15 ప్రభాతవార్త : ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ వేడుకల్లో కనుమపండుగరోజున నిర్వహించే గిరి ప్రదక్షిణలో పోలీసులు చక్కని బందోబస్తు నిర్వహించారు. డిఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సిఐలు గోపి, వెంకటేశులు, తిమ్మయ్యలతో పాటు ఎస్ఐలు ప్రత్యేక పోలీసు బలగాలుతో పాటు పోలీసు సిబ్బందితో చక్కని బందోబస్తు నిర్వహించి భక్తులు, మరియు ప్రజల మన్ననలు అందుకున్నారు.

## ప్రయాణీకుడికి ల్యాప్‌ట్యాప్ అప్పగింత



తొట్టంబేడు, జనవరి 15 ప్రభాతవార్త : ఏర్పేడు మండలం క్రిష్ణంపల్లికి చెందిన మునిరామిరెడ్డి కుమారుడు జి.మునిశేఖర్(31) బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. మునిశేఖర్ తన ల్యాప్‌ట్యాప్‌ను బ్యాగులో పెట్టుకుని బస్సులో మరచి పోయాడు. వెంటనే శ్రీకాళహస్తి ఆర్టీసి అధికారులను సంప్రదించి అతని యొక్క ల్యాప్‌ట్యాప్‌ను అందించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ చక్రవర్తి, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## సంప్రదాయాలను భావితరాలను నేర్పించాలి : ఎంఎల్ఏ



తొట్టంబేడు, జనవరి 15 ప్రభాతవార్త : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు నేర్పిం చాలని ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. పూడి గ్రామంలో ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు అదేవిధంగా చిన్నారులకు ఆటల పోటీలు మరియు వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినంద నీయం అని తెలిపారు. ప్రతి ఏడాది పూడి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. బుధవారం గ్రామంలో పండరీ భజనల కార్యక్రమానికి ఎంఎల్ఏతో పాటు ఆయన సతీమణి బొజ్జలరిషితారెడ్డి, ఎంఎల్ఏ మాతృమూర్తి బొజ్జలబృందమ్మ, నాయకులు చెంచయ్యనాయుడు పాల్గొన్నారు. ముందుగా వీరికి తెలంగాణా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్‌శాఖ డైరెక్టర్ గుమ్మళ్ళసృజన, మాజీ ఐఎఎస్ అధికారి గుమ్మళ్ళ బలరామయ్య, మాజీ సర్పంచ్ సుగుణశీల,స్పందన స్వచ్ఛంద సేవాసంస్థ కార్యదర్శి బాలమురళీ, చక్రిలు పాల్గొన్నారు. కాగా త్రినేత్ర నాట్యమండలిచే పి.మాధవనాయుడు, పి.నరసింహనాయుడు, జె.శ్రీనివాసులు, జె.బాలమురళీ, పి.రాధన్నల ఆధ్వర్యంలో ఊహజీవులు సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు.

## కన్నుల పండువగా శ్రీమూలస్థాన ఎల్లమ్మ రధోత్సవం



చంద్రగిరి, జనవరి 15 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి రథోత్స వం కన్నుల పండువగా సాగింది. సంక్రాంతి మహోత్స వాలను ఆలయ ఈఓ కె.మమత అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం విశేష అలంకృతులైన అమ్మవారు త్రిశూల ధారిణియై రథంపై అధిష్టించి పట్టణ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి రథంపై ఉప్పు, మిరియాలను వెదజల్లి తమ మ్రొక్కులు తీర్చుకున్నారు.

**-మహిషాసుర మర్దినిగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ:**

చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ మహిషాసురసుర మర్ధిని అలంకరణలో భూతవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్స వమూర్తిని ఆలయ అర్చకులు సూరి స్వామి వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి భూత వాహనంపై అధిష్టింపజేశారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, బ్యాండు బాజాలు, కేరళ బృందం వాయిద్యాల నడుమ ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

## కన్నులపండువగా అయ్యప్ప జ్యోతి మకర దర్శనం



సూళ్లూరుపేట, జనవరి 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో కేరళ శబరిమలైలోని అయ్యప్ప జ్యోతి దివ్య దర్శనాన్ని పురస్కరించుకొని స్థానికంగా అయ్యప్ప జ్యోతిని మంగళవారం రాత్రి వెలిగించారు. టిటిడి బోర్డు మాజీ సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అయ్యప్ప జ్యోతిని భక్తుల అయ్యప్ప శరణ ఘోషల మధ్య వెలిగించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అయ్యప్ప మకరజ్యోతి దివ్యదర్శనాన్ని తిలకించారు. అలాగే పట్టణంలోని పాండురంగ గుడి వద్ద అయ్యప్ప మకర జ్యోతిని వెలిగించారు. అనంతరం శ్రీనాగేశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మకర జ్యోతిని పురస్కరించుకొని లక్ష ప్రమిదలను దేవస్థానంలో వెలిగించారు. అనంతరం అయ్యప్పస్వామి గ్రామోత్స వాన్ని చేపట్టారు.

## ప్రగతి సేవా సంస్థచే ఘనంగా కనుమ పండుగ



గూడూరు, జనవరి 15 ప్రభాతవార్త : "పట్టణంలో బుధవారం వరగలి క్రాస్ రోడ్డు దాటి సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ దగ్గర ఉన్న శ్రీకృష్ణ గోశాలలో కనుమ పండుగ రోజున గోపూజను బూదిదపాటి వెంకట రత్న మాచారి, ఆయన భార్య ప్రభావతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్నప్పటికీ పట్టణ సమీపాన పల్లెటూరి వాతావరణంలో జరుగుతున్న ఈ గోపూజ కార్యక్రమానికి ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులను ఆహ్వానించిన, వెంకట రత్నమాచారి దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలలో ప్రగతి సేవా సంస్థ సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలనిదిగా కోరారు. ప్రగతి సేవా సంస్థ సేవా కార్యక్రమాలలోనే కాక ఇలాంటి పుణ్య కార్యక్రమాలను కూడా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ధనంజయరెడ్డి, శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్, ప్రగతి సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజనేని ట్రస్ట్‌చే గిరిజనులకు బట్టలు పంపిణీ



చిల్లకూరు, జనవరి 15 ప్రభాతవార్త : చిల్లకూరు మండలంలోని నాంచారమ్మ పేట, కడివేడు, నక్కలవారి కండ్రిగ గ్రామాల్లోని గిరిజనులకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా, రాజనేని వారి సంక్రాంతి సంబరాల్లో భాగంగా గిరిజనులకు ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత శ్రీనివాసులు నాయుడు, సహాయక వ్యవస్థాపకులు శిరీషమ్మ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కాలనీ దూరం చేసేది ఒక్క చదువు మాత్రమేనని, ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించి అభివృద్ధిలోకి తీసుకురావాలని, పేదలకు విద్య, వైద్యం అందించడంలో మా ట్రస్ట్ ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామయ్య నాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్, అహ్మద్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ధనంజయరెడ్డి దాతృత్వం వెలకట్టలేం!

**- ఎంఎల్‌సి మేరిగ మురళీధర్**



కోట, జనవరి 15 ప్రభాతవార్త : వైసీపీ సెంట్రల్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి దాతృత్వం వెలకట్టలేమని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరిం చుకొని కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామంలో దీపక్‌రెడ్డి గిరిజన కాలనీలో 300 మంది గిరిజనులకు ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ చేతులు మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల మధ్యలో ధనంజయరెడ్డి సంక్రాంతి పండుగను జరుపుకోవడం అభినందనీయమన్నారు. గిరిజన కుటుంబాల్లో ఆనందం చూడటమే ధనంజయరెడ్డి ఆశయమన్నారు. ఆ క్రమంలో గిరిజనులకు పండుగ కొరత ఉండకూడదన్న ఉద్దేశంతో పండుగ కింద 300 కుటుంబాల వారికి దుస్తులను పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ప్రజల్లో ఉండటం ఆయన నైజమన్నారు. ధనంజయరెడ్డి నేటి యువతరానికి ఆదర్శమన్నారు. అంతకు ముందు బాణాసంచా, తప్పెట్లు మధ్య ధనంజయరెడ్డికి, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్‌కు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ధనంజయరెడ్డి ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించడంతో గిరిజనుల్లో ఆనందం పెల్లుబుకింది. ఆయన వెంట ఎంపిపి దాసరి అంజమ్మ, మాజీ జడ్పిటిసి సభ్యులు సుబ్ర హ్మణ్యం యాదవ్, శివరామనాయుడు, గోని శేషమ్మ, కోటారెడ్డి, నాగూర్ యాదవ్, గోనిపల్లి మస్తాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు



కోట, జనవరి 15 ప్రభాతవార్త : ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యాప్రదాత పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జయంతిని బుధవారం కోట మండలం విద్యానగర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి విద్యాసంస్థల్లో వేలాది మంది చదువుకొని ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. బాలకృష్ణారెడ్డి అందించిన సేవలకు గాను ఆనాడే భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని అందించిందని చెప్పారు. పేద విద్యార్థుల హృదయాల్లో బాలకృష్ణారెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఆయన ఆశయాలను నేటితరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణపై అవగాహన



చిల్లకూరు, జనవరి 15 ప్రభాతవార్త : ఆరోగ్య పరిరక్షణ పై ఆదాని ఫౌండేషన్ చిల్లకూరు మండలం వరగలి గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులకు క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించడంలో వరగలి గ్రామ పంచాయతీ భాగస్వామ్యంతో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అదానీ ఫౌండేషన్ వరగలి గ్రామంలో హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. వ్యక్తిగత శుభ్రత పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన రోగాలు బారిన పడకుండా ఉండొచ్చని పేర్కొన్నారు. వ్యక్తిగత శుభ్రత పర్యావరణ పరిరక్షణ వంటి వాటిపై గ్రామాల్లో అవగాహన కల్పించడం పట్ల గ్రామస్తులు అదానీ ఫౌండేషన్,అదానీ కృష్ణపట్నం పోర్టును అభినందించారు.

## మోకాళ్లపై నిరసన తెలిపిన కార్మికులు



వెంకటగిరి, జనవరి 15 ప్రభాతవార్త : జీతాలు ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు మోకాళ్ళ బై కూర్చొని నిరసన తెలిపారు. పండుగ రోజు కూడా ధర్నా చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు చేస్తున్నారు. ఈ సిఐటియు జిల్లా నాయకులు వడ్డేపల్లి చంగయ్య మాట్లాడుతూ జీతాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు చేసుకోలేక పోయినట్టు తెలిపారు. మున్సిపల్ కార్మికులు జీతాలు లేకపోవడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీధర్, అలాగే శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు కార్మికుల పట్ల బాధ్యతారాహిత్యంతో పనిచేస్తున్నారని అన్నారు. నిరసన దీక్షలు చేస్తుంటే చైర్పర్సన్ గాని, ఎమ్మెల్యే గాని పట్టించుకోకపోవడం సమస్యలు పరిష్కారం చేయకపోవడం దురదృష్ట కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొరబాబు మున్సిపల్ యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం ప్రచారం



ఓజిలి, జనవరి 15 ప్రభాతవార్త : ఓజిలి మండలంలోని కురుకొండ, ఓజిలి గ్రామాల్లో బుధవారం ఉత్తరాయణం, బోగి, సంక్రాంతి పండుగల విశిష్ఠతను తెలియజేయడానికి త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక వి.కోట, బంగారుపాలెం, పలమనేరు కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గురువు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. కోరికలు, కర్మలు పూర్తిగా లేకుండా పోతే ఉత్తరాయణం రోజు మోక్షం కలిగి విముక్తి కలుగుతుందన్నారు. కాబట్టి మకర సంక్రాంతిని పెద్దపండుగ అంటారని గ్రామస్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వి.కోట కమిటీ, బంగారు పాళ్యం 1 కమిటీ, పలమనేరు కమిటీల అధ్యక్షులు సభ్యులు కె.అశోక్ బాబు, డి.బాలాజీ, భాస్కర్, చరణ్, సంతోష్, ఉదయ్, ఝాన్సీ, వింధ్య, రెడ్డెమ్మ, హేమంత్, జీవరత్న, రేఖ కళ్యాణిలు పాల్గొన్నారు.

## అంచెలంచలుగా... పలమనేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

**- ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి -ప్రజలకు ఇచ్చినహామీలను నెరవేర్చుతాం.**



పెద్దపంజాణి,జనవరి 15 ప్రభాతవార్త: వైకాపా పాలనలో ఆగిపోయిన పలమనేరు నియోజకవర్గాన్ని అంచెలంచలుగా అభివృద్ధిచేస్తామని ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కెళవాతి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.సీఎం నారాచంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజలకుఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చుతామని ఆయన పేర్కొన్నారు.కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక ఆరునెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి చర్యలుతీసుకున్నట్లు పేర్కొన్నారు.రూ.13కోట్లు సిసిరోడ్లు,10కోట్లతో లింకురోడ్లు,ఈఏసీ ద్వారా 132కోట్లతో 117పనులు చేపట్టినట్లు తెలిపారు,29.09 కోట్లతో కౌండిన్య పరివాహక ప్రాంతంలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు,6.92కోట్లతో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్,1.90కోట్లతో జగజ్జీవన్‌రామ్ భవణం,గంగన్న శిరస్సు స్టేజ్ 1 క్లియరెన్స్‌కోసం 9.32కోట్లు,గంగన్న శిరస్సు స్టేజ్ 2 క్లియరెన్స్ కోసం27కోట్లు,లోవోల్టేజీ సమస్య పరిష్కారం కోసం 45కోట్లతో సబ్‌స్టేషన్లు ఏర్పాటు,పాల్‌టెక్నిక్ కాలేజి బిల్డింగ్ నిర్మాణంకు రూ.11కోట్లు,33 ఎకరాల్లో మోడల్‌అగ్రికల్చర్ మార్కెట్ ఏర్పాటు,కుంకీ ఏనుగుల ప్రాజెక్ట్,5.80 కోట్లతో టౌన్‌హాల్ ఏర్పాటు,22కోట్లతో ఎస్.టి.పి ప్లాంట్ ఏర్పాటు,బీసీ బాలికల రెసిడెన్సియల్ కాలేజ్‌కు 17కోట్లు,మైనారటీ బాలికల రెసిడియన్స్ కాలేజీ కొరకు 15కోట్లు,వి.కోటలో డిగ్రీకాలేజీ ఏర్పాటు,22.65కోట్లతో కైగల్ ప్రాజెక్ట్,9కోట్లతో కోల్డ్‌స్టోరేజి సిప్ (క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్) అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు,కాగా 110కోట్లతో పట్టణంలో పూర్తిస్థాయిలో సూర్తిస్థాయిలో రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. అంతకుముందు గ్రామంలోజరిగిన కనుమ పండుగవేడుకల్లో ఆయన తనకుటుంబీకులతో కలసి పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో గోపూజ నిర్వమించారు.అనంతరం గ్రామస్థులు పశువుల ప్రదర్శనను ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానికనాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాణిపాకం గోశాలలో ఘనంగా కనుమ వేడుకలు




కాణిపాకం, జనవరి 15 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పుస్కరించుకుని కనుమ రోజు బుధవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం గోశాలలో కనుమ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ, కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా కనుమ పండుగ సందర్భంగా ఆలయ గోశాలలో కనుమ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం గోశాలలో వున్న పశువులకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పచ్చగడ్డిని, అరటిపండ్లు, బెల్లం, నానబెట్టిన బియాన్ని గోమాతలకు మేతగా అందించారు. అనంతరం అలాగే గోమాతలను గోశాల నుండి మంగళవాయిద్యాల నడుమ ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాల మాడావీధుల చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, అర్చకులు, వేదపండితులు, ఉభయదారులు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## గోవిందునికి గోదా మాలల అలంకరణ



తిరుమల,జనవరి 15 ప్రభాతవార్తప్రతినిధి: ధనుర్మాసం ముగింపుతో గోదా దేవి పరిణయోత్సవంకు గోవిందునికి గోదాదేవి ధరించిన మాలలను అలంకరించారు. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోని ఆండాళ్ గోదాదేవి చెంతనుండి దేవునికి ప్రత్యేకంగా మాలలు అందాయి.



## గోమాతలకు పూజలు చేసిన భానుప్రకాశ్‌రెడ్డి

తిరుపతి,జనవరి 15ప్రభాతవార్త: గోవులను రక్షించు కుందాం... సంస్కృతిని కాపాడుకుందాం పేరుతో కనుమ పండుగరోజు బుదవారం ఎస్వీ గోశాలలో గోమాతలకు పూజలు చేశారు. కనుమపండుగ సందర్భంగా టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి దంపతులు గోశాలలో వేడుకగా గోపూజలు నిర్వహించారు. పండ్లు, దాణా తినిపించారు.

## ఆర్టీసీ దుకాణాలపై ఇంటలిజెన్స్ అధికారులు ఆరా

కోట, జనవరి 15 ప్రభాతవార్త : కోటలోని ఆర్టీసీ షాపింగ్ దుకాణాల వ్యవహారంపై ఇంటలిజెన్స్ ఉన్నతాధికారులు ఆరా తీశారు. ఇక్కడి 1996లో ఆర్టీసీ వారు స్థలాలు కేటాయిస్తే ఆ స్థలాల్లో వ్యాపారులు సొంత నిధులతో చిన్న చిన్న గదులు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకొని కుటుంబాలను పోషించు కుంటున్నారు. ఈ క్రమంలో తమకు శాశ్వత భద్రత కల్పించాలని దుకాణదారులు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌ను, విద్యాశాఖమంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటలిజెన్స్ అధికారులు వచ్చి దుకాణదారులతో మాట్లాడారు. వివరాలు సేకరించి వెళ్లారు.

## కోడే గెలిచింది. యథేచ్ఛగా పందేలు

కోట, జనవరి 15 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా కోట మండలంలో కోడిపందేలు జోరుగా జరిగాయి. పండక్కి వారంరోజులు ముందు నుంచే అక్కడక్కడా పందేలు నిర్వహిస్తున్నా, భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో పందేల నిర్వహణకు తెరలేపారు. కొత్తపట్నం, గోవిందపల్లి, కర్లపూడి, మద్దాలి, చిల్లకూరు మండలం కాకువారిపాలెం, కనుపూరు, కుమ్మరివారిపాలెం, కేశవరం తదితర గ్రామాల్లో కోడిపందేలు, డైమండ్‌డబ్బా జూదం పెద్దఎత్తున జరిగాయి. పందేలను తిలకించదానికి వివిధ గ్రామాల నుంచి వాహనాల్లో ప్రజలు అక్కడికి చేరుకున్నారు.

## మాయావతి జన్మదిన వేడుకలు

కోట, జనవరి 15 ప్రభాతవార్త : బిఎస్‌పి అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలను బుధవారం కోటలోని బిఎస్‌పి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు మీజూరు మాధవ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మాయావతి సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పనబాక హేమంత్, అశోక్ కాంబ్లే, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, శీను, పాల మల్లి తదితరులు పాల్గొన్నారు.

## పండక్కి రండి సార్

**- చంద్రబాబుకు ఎమ్మెల్యే ఆహ్వానం**



సూళ్లూరుపేట, జనవరి 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేట కేంద్రంగా 18, 19, 20 తేదీల్లో జరుగుతున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు రావాలని ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నారావారిపల్లె పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి ఆహ్వానించారు. మూడురోజుల వేడుకకు మీరు వస్తే నిండుతనం చేకూరుతుందని ఆమె చంద్రబాబును అభ్యర్థించారు. ఇందుకు ఆయన పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



సూళ్లూరుపేట, జనవరి 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేట మండల పరిధిలోని శ్రీకాళహస్తికి వెళ్లే మార్గంలో పెరిమిటిపాడు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వాటంబేడు మునిరాజా అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. మునిరాజా తన స్నేహితుడితో కలిసి మోటార్‌బైక్‌పై వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడు వాటంబేడు మునిరాజా తడ మండలం మాంబట్టు గ్రామానికి చెందినవాడు. ఇతనితో పాటు మోటార్‌బైక్‌లో వెళుతూ తీవ్రంగా గాయపడిన సూళ్లూరుపేటకు చెందిన పరంధామ్‌ను మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలించారు. సూళ్లూరుపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజనేని ట్రస్ట్‌చే వృద్ధాశ్రమంలో సంక్రాంతి కానుకలు



గూడూరు, జనవరి 15 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని శ్రీ సాయిరామ్ వృద్ధాశ్రమలో శ్రీ రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ అధ్యర్యంలో సంక్రాతి సంబరాల్లో భాగంగా వృద్ధాశ్రంలో ఉన్న వృద్ధులకు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో సంక్రాతి కానుక గా బట్టలు, భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక, సహాయక వ్యవస్థాపకులు శిరీషమ్మ, ట్రస్ట్ కార్యదర్శి రామయ్యనాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, బాబు, భాస్కర్, మస్తాన్ లు పాల్గొన్నారు.

## దువ్వూరు కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



చిల్లకూరు, జనవరి 15 ప్రభాతవార్త : చిల్లకూరు మండలంలోని బల్లవోలు గ్రామంకు చెందిన తెలుగుదేశం నాయకులు దువ్వూరు కృష్ణారెడ్డి హఠాత్తుగా చెందడం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని గూడూరు శాసనసభ్యులు పాశం కుమార్ అన్నారు. మంగళవారం బలవోలు గ్రామంలో కృష్ణారెడ్డి పార్ధవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త తానంకి నానాజీ, పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చిల్లకూరు పట్టాభిరామ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జానకిరామ్‌రెడ్డి, పచ్చ వెంకటేశ్వర్‌నాయుడు, సర్వార్ నాగేశ్వరావు నాయుడు, వారి కుటుంబ సభ్యులు అభిమానులు మధ్య అంతిమయాత్ర నిర్వహించారు.

## కన్నుల పండువుగా శిరిడి సాయిబాబా తెప్పోత్సవం



వెంకటగిరి, జనవరి 15 ప్రభాతవార్త : పట్టణంలోని కుమ్మరి గుంట పుష్కరణిలో శిరిడి సాయిబాబా తెప్పోత్స వం కన్నుల పండుగ జరిగింది. చిలుక వాహన తెప్పపై సాయిబాబా విహరించారు. 35 సంవత్సరాల నుండి సాయిబాబా తెప్పోత్స వం ఘనంగా నిర్వహిస్తు న్నారు. సాయి బాబా తెప్పోత్సవం వేలాది మంది భక్తులు తిలకించారు. సాయిబాబా తెప్పోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఏవి రమణ, ఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## కోళ్ళ పందెలు ఆడుతున్న నలుగురు అరెస్టు



వాకాడు, జనవరి 15 ప్రభాతవార్త : వాకాడు మండలంలోని కొండాపురం గ్రామంలో కోళ్ళ పందెలు ఆడుతున్న నలుగురుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. బుధవారం తమకు వచ్చిన సమా చారం మేరకు కోళ్ళ పందెలు ఆడుతున్న స్థావరాలపై ఎస్ఐ, సిబ్బంది దాడులు నిర్వహించి కోళ్ళను, నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం



ఎదురుసేవలో సందడే సందడి

శ్రీకాళహస్తి, జనవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. బుధవారం సోమాస్కంద మూర్తి అయిన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవేరి జ్ఞానమ్మ అమ్మవార్ల గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు. సుమారు 21 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని, సాయంత్రం శుక బ్రహ్మాశ్రమం సమీపంలోని మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా విభాగం వద్ద వేలాది మంది భక్తులు ఎదురుసేవలో పాల్గొన్నారు. సాయంత్రం మూడు గంటల నుంచే గిరి ప్రదక్షిణకు వెళ్ళిన భక్తులు తిరిగి రావటం కనబడింది. పట్టణంలోని ప్రజలకు ఆహ్లాదం సమకూర్చే స్థలాలు ఎదురుసేవను ఓ మేళాగా మలచుకున్నారు. సువర్ణముఖి నదిలోని ఇసుక తిన్నెల్లో పట్టణానికి చెందిన పురుషులు, స్త్రీలు కలసి సంబరాలు జరుపుకున్నారు. రక రకాలైన ఆటలు, పాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఇదో జాతరగా ఇక్కడకు మజిలి దుకాణాలు చేరుకున్నాయి. స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణం ముగించుకొని రావటంతో శుకబ్రహ్మాశ్రమం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి,డెప్యూటీ ఇఓ.ఎన్.ఆర్ కృష్ణారెడ్డి,ఎసి కస్తూరి వారి సహచరులు స్వామి అమ్మవార్లను మోసే కార్యక్రమాల్ని చేపట్టారు.

**అన్నదానాలు:**

గిరి ప్రదక్షిణం సందర్భంగా కొండ కొనల్లో పలువురు అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు.వేడాం వద్ద పట్టణ ప్రముఖుడు తీగల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు చక్కగా భోజనం ఏర్పాటు చేశారు.అలాగే సుమారు రెండు వేల మంది భక్తులకు సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్ని భాను ప్రకాష్ పర్యవేక్షించారు. కాగా ధర్వాజ వారి తోట వద్ద ప్రతి ఏడాది సంక్రాంతి, శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించే గిరి ప్రదక్షిణకు భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటుచేశారు.దర్వాజ కుంటుంసభ్యులు సోదరులు అన్నదానంను పర్యవేక్షించారు.

**గొబ్బెమ్మల నిమజ్జనం:**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటి నందు గొబ్బెమ్మను ప్రతిష్ఠించటం కనుమ పండుగ రోజు నిమజ్జనం చేయటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గతంలో పట్టణంలోని సువర్ణముఖి నది వద్ద నిమజ్జనం జరిపేవారు. మారుతున్న కాలానుగుణంగా గిరిప్రదక్షిణం రోజు మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా పార్కు వద్ద నిమజ్జనాన్ని చేపడుతున్నారు. అక్కడ సోమవారం రాత్రి సువర్ణముఖి నదిలో గొబ్బెమ్మను నిమజ్జనం జరిపారు. ఈ సంబరాలు మిన్నుముట్టాయి. మహిళలు గొబ్బి పాటలు పాడుతూ చూపరుల్ని ఇట్టే ఆకట్టుకున్నారు.

**ఎదురు సేవ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన గిరిప్రదక్షణ శనివారం సాయంత్రం ముగిసింది. శుకబ్రహ్మ శ్రమం సమీపంలోని పదహారుకాళ్ళమండపం వద్ద స్వామిఅమ్మవార్లను కొంత సేపు విడిది నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాన్ని భక్తులు దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. ఏడాదిలో రెండు సార్లు మాత్రమే కైలాసనాథుడు ఇక్కడకు వస్తారు కాబట్టి విశేషంగా హారతులిచ్చారు. తీర్థప్రసాదాలను అందించారు. కాగా పట్టణానికి చెందిన వేలాది మంది ఎదురుసేవా కార్యక్రమాల్లో

## గిరిప్రదక్షిణ స్వామి అమ్మవార్ల సేవలో పవార్ కుటుంబం



శ్రీకాళహస్తి,జనవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో బుధవారం గిరి ప్రదక్షిణం సందర్భంగా పవార్ కుటుంబం స్వామి అమ్మవార్లకు హారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు స్వామి అమ్మవార్లకు హారతుల్విడం అనవాయితీగా వస్తున్నది. ఈ సందర్భంలో పివిఆర్ గ్రూప్ డైరెక్టర్ జనార్ధన్‌రావు పవార్‌ను చూసిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చిరునవ్వుతో పలకరించి కరచాలనం చేసుకున్నారు. పవార్ కుటుంబ సభ్యులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా ప్రముఖటోకు వ్యాపారి అయ్యప్ప జనరల్‌స్టోర్స్‌కు చెందిన యజమానులు చంద్ర, రాజ, యువల సారథ్యంలో స్వాగతం పలికారు.